



# కరపత్రం

SINCE 2014

శుక్రవారం జూలై 11 2025 సంపుటి :0 సంచిక :266 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


## తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభం



హైదరాబాద్:
తెలంగాణ మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షత జరుగుతున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.గత సమావేశంలో ప్రతి మూడు నెలలకోసారి క్యాబినెట్ సమావేశాన్ని 'స్టేటస్ రిపోర్ట్ మీటింగ్'గా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు జరిగిన 18 మంత్రిమండలి సమావేశాల్లో తీసుకున్న 327 నిర్ణయాలు, వాటి అమలుపై 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్'ను ఈ భేటీలో సమర్పించి చర్చించే అవకాశాలున్నట్లు సమాచారం. మేడిగడ్డ బ్యారేజీలో మరమ్మతులపై ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ ఇచ్చిన నివేదికలపై చర్చించే అవకాశాలున్నట్లు తెలిసింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు, గోశాలల నిర్మాణం, మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు..తదితర అంశాలపైనా మంత్రిమండలి చర్చించనున్నట్లు సమాచారం.

## యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్.. మరోసారి వైద్య పరీక్షలు




హైదరాబాద్:
మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు.ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటుందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు.

## నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..

### -17 వేల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ రెడీ



హైదరాబాద్:
నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తోన్న నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ భారీ గుడ్ న్యూస్ చెప్పింది. 17 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందని తెలిపింది. 2026 మార్చి లోపు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గురువారం (జూలై 10) సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది.దాదాపు ఐదు గంటల పాటు జరిగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, నోటిఫికేషన్లు, ఇతర అంశాలపై మంత్రి మండలి సుదీర్ఘంగా చర్చించింది. కేబినెట్ భేటీ ముగిసిన అనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 17 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందని తెలిపారు. 2026 మార్చి లోపు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.కాగా, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించింది కాంగ్రెస్. ఈ జాబ్ క్యాలెండర్ ఆధారంగా నోటిఫికేషన్లు జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయనుంది. జాబ్ క్యాలెండర్ ద్వారా నిరుద్యోగులకు ఎప్పుడు నోటిఫికేషన్లు వస్తాయి.. ఎలా ప్రిపేర్ కావాలనే గందరగోళం ఉండదు. జాబ్ క్యాలెండర్ వివరాల ప్రకారం.. ఉద్యోగాలకు సిద్ధం కావచ్చు.



## ట్యాపింగ్ ఫైల్స్: అరెస్టు నుంచి మినహాయింపు వద్దు..

### -ప్రభాకర్ రావుపై సుప్రీంకు సిట్

- విచారణకు సహకరించడం లేదని పిటిషన్
- ఢిల్లీకి డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రభాకర్ రావు విచారణకు సహకరించడంలేదని, ఆయనను అరెస్టు నుంచి మినహాయించవద్దని కోరుతూ పిటిషన్ దాఖలు చేసేందుకు సిట్ సిద్ధమైంది. ఈ మేరకు డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. వచ్చే నెల 4న ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పై సుప్రీంలో విచారణ జరగనుంది.

## సీఎం రేవంత్‌కు కవిత సవాల్



కొత్తగూడెం:
పదే పదే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత సవాల్ విసిరారు. జూలై 10వ తేదీ) కొత్తగూడెంలో తెలంగాణ జాగృతి విస్తృత సమావేశంలో కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.పదే పదే కేసీఆర్ అసెంబ్లీకి రావాలనేది డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో భాగంగా చేస్తున్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఎందుకు ఇస్తలేరో చర్చ చేద్దామన్నారు. ఎందుకు తులం బంగారం ఇస్తలేరో, ఎందుకు పింఛన్లు పెంచడం లేదో చర్చిద్దాం. మేం మహిళలం అందరం పోలీస్ కమాండ్ సెంట్రల్‌ఖు వస్తాం. వీటిపై చర్చిద్దాం' అని కవిత సవాల్ చేశారు.

## కల్తీ కల్లు ఘటన.. 44కి చేరిన బాధితులు

### - మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్:
కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### - ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్



2లో..

హైదరాబాద్,జూలై10:
హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

### - ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి
### - మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్



2లో

హైదరాబాద్,జూలై10:
తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

### పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు



హైదరాబాద్,జూలై10:
హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్‌ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు రిమాండ్



మల్కాజ్‌గిరి:
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే.

మిగతాది 2లో

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్:
తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

# సంపాదకీయం

## ట్రంప్ తిరుగుబాటు!



ఈసారి ఎలాగైనా నోబెల్ శాంతి బహుమతి చేజిక్కించుకోవాలన్న ఆత్రపడుతున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన కాల్పుల విరమణ ప్రతిపాదనకు అంగీకరించని రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ఆగ్రహించి ఉక్రెయిన్‌కు తిరిగి ఆయుధాలు సరఫరా చేయబోతున్నట్టు మంగళవారం ప్రకటించారు.ట్రంప్ వచ్చే నాటికే రష్యా%–%ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండగా దాన్ని ఆపాలంటూ పిలుపునిచ్చి పలు దఫాలు రెండు దేశాలతోనూ మాట్లాడారు. దూతల్ని పంపారు. కానీ పుతిన్ ముందు అవేమీ పనిచేయలేదు. మారణాయుధాల డ్రోన్‌లతో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై దాడులు సాగిస్తూనే ఉన్నారు. అమెరికా నుంచి ఆయుధ సరఫరా నిలిచి పోవటం, దాడులకు అనువైన వేసవి కాలం కావటం రష్యాకు కలిసొచ్చింది.తూర్పు ఉక్రెయిన్‌లోని డొనెస్క్ ప్రాంతాన్ని కైవసం చేసుకోవటం ఆయన లక్ష్యంగా కనబడుతోంది. 2022 తర్వాత ఈ ప్రాంతంలో రష్యాది పైచేయి కావటం ఇదే తొలిసారి. ఇప్పటికే డొనెస్క్ ప్రాంతంలో మూడింట రెండొంతుల ప్రాంతం రష్యా దళాల అధీనమైంది. అక్కడి కాస్టన్‌టేనుకా నగరం తమ వశమైతే డొనెస్క్ ప్రాంతంలో వరసగా ఉన్న నగరాలన్నీ కుప్పకూలుతాయని ఆ దళాలు భావిస్తున్నాయి.దౌత్యం నెరపదల్చుకున్నప్పుడు నిర్దిష్టమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలి. మధ్యవర్తిగా రెండు పక్షాలతో మాట్లాడి వారి డిమాండ్లేమిటో ముందు తెలుసుకోవాలి. అటు ఉభయ పక్షాలూ కొంత తగ్గటానికి సిద్ధపడాలి. తగ్గటం మాట అటుంచి రష్యా%–%ఉక్రెయిన్‌లు రెండూ యుద్ధం కొన సాగింపులోని నిరర్థకతను గుర్తించటం లేదు. ఎప్పటిలా అమెరికా ఆయుధాలు అందజేస్తే తన వంతుగా రష్యాపై దాడులు సాగిస్తాననీ, పర్యవసానంగా ఎప్పటికైనా ఆధిక్యత సాధించగలననీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చెబుతున్నారు. ఈ మాటలు మాట్లాడేది ఆయనే అయినా, పలికి స్తున్నది పాశ్చాత్య దేశాలు. ట్రంప్ ఊగిసలాట ధోరణి, దేనికీ కట్టుబడి ఉండని ఆయన వైఖరి వగైరాలు ఏదో దశలో ఉక్రెయిన్‌కు అక్కరకొస్తాయని అవి భావిస్తున్నాయి.నిజానికి ఉక్రెయిన్ ఈ యుద్ధంలో ఎప్పుడో ఓటమిపాలైంది. దాన్ని కప్పిపుచ్చటానికి బైడెన్ ఏలుబడిలోని అమెరికా, పాశ్చాత్య దేశాలూ ఎప్పటికప్పుడు ఉక్రెయిన్‌కు అధునాతన ఆయుధాలందిస్తూ రష్యా నగరాలపై, దాని యుద్ధ నౌకలపై, ఇతరేతర కీలక ప్రాంతాలపై దాడులు కొనసాగేలా చూశాయి. కానీ ట్రంప్ వచ్చాక ఆయుధ సాయం ఆగిపోయింది. ఆర్థిక సాయమూ నిలిచిపోయింది. పాశ్చాత్య దేశాలు అతి కష్టమ్మీద తమ వంతుగా ఆ బరువును భుజాలకెత్తుకున్నా అది ఏ మూలకూ చాలటం లేదు.అందుకే గత పక్షం రోజులుగా రష్యా సాగిస్తున్న వరస దాడులతో ఉక్రెయిన్‌కు ఊపిరాడటం లేదు. డొనెస్క్ నగరాన్ని రక్షించటంలో నిమగ్నమైన తన దళాలకు ఆహారమూ, ఆయుధాలూ పంపటం మాట అటుంచి కనీసం గాయపడినవారిని వెనక్కి తీసుకొచ్చే వెసులుబాటు కూడా దొరకటం లేదు. ఆ నగరం చుట్టూవున్న ప్రాంతాలన్నీ రష్యా చేజిక్కించుకుంది. నిజానికి ఈ యుద్ధం ఉక్రెయిన్ స్వయంకృతం. అమెరికా, పాశ్చాత్య దేశాల మాట విని రష్యాపై గిల్లికజ్జాలకు పోయింది.పక్షంరోజుల్లో రష్యాను దారికి తీసుకురాగలమని పాశ్చాత్య దేశాలు విశ్వసించాయి. రష్యా తమపైకి దండెత్తి వస్తే 'నాటో' సైన్యాలతో దాన్ని సులభంగా మట్టికరిపించగలమను కున్నాయి. ఇందుకోసం ఉక్రెయిన్‌లో తమకు అనుకూలుడైన జెలెన్‌స్కీకి పట్టంగట్టాయి. రష్యాతో సమవుజ్జీ కాకపోవటంతో ఇప్పటికే ఆ దేశం తీవ్రంగా నష్టపోయింది. పాశ్చాత్య దేశాల బాసటతో రష్యాకు నష్టం కలిగించిన మాట నిజమే అయినా, అదే ఇప్పుడు రష్యా పట్టుదలకు కారణమైంది.యుద్ధం ఆపాలని ట్రంప్ నేరుగా పుతిన్‌తో ఫోన్ సంభాషణలు సాగించినప్పుడు ఆయన 'మూల కారణాల'ను ప్రస్తావించారని, అవి పరిష్కారం అయితే తప్ప యుద్ధం ఆపేది లేదన్నారని కథనాలు వెలువడ్డాయి. ఆ మూల కారణాల్లో నాటో దూకుడు ఒకటైతే, ఉక్రెయిన్‌ను ఉసిగొల్పటం రెండోది. యూరప్ భద్రతకు సంబంధించి కొత్త అమరిక ఉండాలని, యుద్ధం ఆగాక ఉక్రెయిన్‌కు నాటోలో సభ్యత్వమీయరాదని పుతిన్ కోరుతున్నారు.నాటో కూటమి ఏర్పడినప్పుడు సోవియెట్ యూనియన్ నుంచి పశ్చిమ యూరప్‌ను పరిరక్షించటమే ధ్యేయమని అది ప్రకటించింది. అదే నిజమైతే 1989లో సోవియెట్ కుప్పకూలి అనేక దేశాలుగా విడివడినాక నాటో అవసరం ఏముంది? సోవియెట్ చివరి అధినేత గోర్బచెవ్ అప్పట్లో ఒక ప్రతిపాదన చేశారు. 'నాటోను రద్దయినా చేయండి... లేక ఆ కూటమిలో మాకు చోటైనా ఇవ్వండి' అన్నదే దాని సారాంశం. అందువల్ల యూరప్ బలపడుతుందనీ, సౌభాగ్యవంతమవుతుందనీ ఆయన చెప్పారు. కానీ అమెరికా ఇందులో కీడు శంకించింది. యూరప్ తనను మించి ఎదుగుతుందని భయపడింది.తూర్పు యూరప్ దేశాలను నాటోలో చేర్చుకోబోమని అప్పట్లో గోర్బచెవ్‌కి హామీ ఇచ్చారు. కానీ అర డజను దేశాలకు సభ్యత్వమిచ్చారు. వేరే దేశాలతో సరిహద్దు తగాదాలు లేని దేశాలను మాత్రమే చేర్చుకోవాలన్న నిబంధనకు మంగళం పాడారు. చివరకు ఉక్రెయిన్‌ను చేర్చుకోవటానికీ సిద్ధపడ్డారు. రష్యాపైకి ఉసిగొల్పారు.వీటిని చర్చించకుండా, ఎలాంటి పరిష్కారం అవసరమో యోచించకుండా ట్రంప్ తన ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా 'యుద్ధం ఆపండం'టూ సందేశాలు పెడుతూ, నోబెల్ శాంతి బహుమతి కోసం ఎదురుచూస్తూ కాలం గడిపితే ఫలితం ఉండదు. ట్రంప్ నిజంగా యుద్ధం ఆపదల్చుకుంటే తటస్థ ఉక్రెయిన్‌కు పూచీపడాలి. నాటో విస్తరణ ఉండబోదని తెలపాలి. ట్రంప్ ఆ పని చేయగలరా?

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

మొదటిపేజీ తరువాయి
ముందుగా కమిటీ– చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్ధవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ– సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ– సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...
శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ– చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను
చేస్తామని తెలిపారు.

# వస్తువుల నాణ్యతపై బిఐఎస్ మార్క్

- పరిశ్రమలకు బిఐఎస్ అనుమతి తప్పనిసరి
- పరిశ్రమలశాఖ అదనపు డైరెక్టర్ రామలింగేశ్వరరాజు

**విజయవాడ,జూలై10:**
భారత ప్రమాణాల బ్యూరో దేశంలో తయారైన వస్తువులు,ఇతర దేశాల నుండి భారతదేశానికి వస్తున్న వస్తువులు భారతీయ ప్రమాణాలను కలిగి ఉన్నాయో లేదో బిఐఎస్ పరిశీలిస్తుందని పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు అన్నారు.. గురువారం మినర్వా హోటల్‌లో భారత ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ ఇండియా ల సహకారంతో ఏర్పాటు– చేసిన ఇండస్ట్రియల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరిశ్రమలశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ. రామలింగేశ్వరరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 లక్షల ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమలు,1100 భారీ పరిశ్రమలు ఉన్నాయన్నారు. బిఐఎస్ మార్క్ తీసుకోని వాటిలో ఎక్కువగా చిన్న పరిశ్రమలు ఉంటాయన్నారు. ఇఒ÷ూ మార్క్ తీసుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందనే కారణంతో అంత ఆసక్తి చూపించటం లేదన్నారు. ఇతర దేశాలకు ఈ వస్తువులను పంపిచాల్సి వచ్చినప్పుడు ఇఒ÷ూ సర్టిఫికేషన్ అవసం తప్పనిసరి అవుతుందన్నారు. మారుతున్న పరిస్థితుల్లో సర్టిఫికేషన్ పొందటం చాలా సులువుగా ఉందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ లు ఇఒ÷ూ సర్టిఫికేషన్ పొందటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు కూడా అందిస్తున్నాయని రామలింగేశ్వర రాజు అన్నారు. బిఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సజినీ పట్నాల మాట్లాడుతూ ఇండియాలో స్టాండర్డ్స్ చేయాలంటే అది ఇఒ÷ూ మాత్రమే చేయాలన్నారు. ఇండియాలో ప్రొడక్ట్ తయారీ, నిల్వ, అమ్మకాలు చేయాలన్నా ఇఒ÷ూ సర్టిఫికేషన్ చేయాలన్నారు. ఇండియాలో 816 వస్తువులకు ఇఒ÷ూ సర్టిఫికేషన్ పొందేలా తప్పనిసరి చేశారన్నారు. ఇతర దేశాలకు చెందిన వస్తువులు ఇండియాలో అమ్మాలన్నా బిఐఎస్ సర్టిఫికేషన్ అవసరం ఉందన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తనిఖీలు నిర్వహిస్తామని, ఫిర్యాదులు వస్తే దాడులు నిర్వహిస్తామని ఆమె చెప్పారు. ఆన్‌లైన్‌లో నాణ్యత నియంత్రణలో ఆ వస్తువు వివరాలు రెండుసార్లు కంటే ఎక్కువ కనిపించకపోతే, ఎవరైనా బిఐఎస్ మార్క్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఆమె చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ విధానంలో భారతీయ ప్రమాణాల అవసరాన్ని జోడించాలని ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రామాణీకరణ కోసం జరిగిన మొదటి రాష్ట్ర స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు– ఆమె చెప్పారు. చైర్మన్ ప్రకాష్ రావు మాట్లాడుతూ, బిస్మార్క్ ఉనికి ఉత్పత్తికి హామీ ఉందని రుజువు అని అన్నారు. నేడు అందరికీ నాణ్యతపై ఆసక్తి పెరిగింది. బిస్మార్క్ అమలు చేస్తే ఉత్పత్తి నాణ్యత పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎమ్ఎస్ఎమ్ఈ లు గ్లోబల్ గా ఎదగాలంటే ఇఒ÷ూ మార్క్ ఉంటే పెరిగే అవకాశం ఉందన్నారు. ఇఒ÷ూ మార్క్ సర్టిఫికేషన్ లో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు ఇస్తున్నాయన్నారు. డిప్యూటీ– డైరెక్టర్ శ్రీ వివేక్ రెడ్డి , భారతీయ ప్రమాణాలను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, బిఐఎస్ లైసెన్స్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి, తదితర అంశాల పై ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో 100 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న వారి ప్రశ్నలకు బిఐఎస్ డైరెక్టర్ సమాధానాలు ఇచ్చారు.

# కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

మొదటిపేజీ తరువాయి
ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు రిమాండ్

మొదటిపేజీ తరువాయి
జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది.

# బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి
మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఆయన వెల్లడించారు."ఇవాల్టితో కలిపి 19 క్యాబినెట్ భేటీలు నిర్వహించాం. ఇప్పటి వరకు జరిగిన భేటీల్లో 321 అంశాలను మంత్రివర్గం ఆమోదించింది. గత మంత్రివర్గ సమావేశాల్లో ఆమోదించిన అంశాల అమలుపై సమీక్ష నిర్వహించాం. ప్రతిష్ఠాత్మక అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్ విద్యాసంస్థలకు యూనివర్సిటీ హోదా ఇచ్చేందుకు ఆమోదం తెలిపాం. ఈ వర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయిస్తారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం" అని పొంగులేటి తెలిపారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు.

# ట్యాపింగ్ ఫైల్స్: అరెస్టు నుంచి మినహాయింపు వద్దు..

మొదటిపేజీ తరువాయి
అప్పటి వరకు అరెస్టు చేయకుండా ఉండేందుకు ప్రభాకర్ రావు సుప్రీంకోర్టు నుంచి మినహాయింపు పొందారు. విచారణకు సహకరించాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది. అయితే అమెరికా నుంచి వచ్చిన ప్రభాకర్ రావు సిట్ విచారణకు హాజరవుతున్నా.. కీలక ప్రశ్నలకు జవాబును దాటవేస్తుండటంతో సిట్ కస్టడీ విచారణ తప్పదని భావిస్తోంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

## 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం

- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

# పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

- వోల్స్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇందారం నాగేశ్వర్ రావు
- ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాలి
- పర్యావరణవేత్త పిట్టల రవిబాబు
- మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలలో గురుపూజతో వన మహోత్సవం





**కరపత్రం ప్రతినిధి–మొగుళ్లపల్లి:** పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు (వోల్స్) ఇందారం నాగేశ్వరరావు సూచించారు. గురువారం గురు పౌర్ణమి సందర్భంగా అటవీ శాఖ, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎం.జె.పి. పాఠశాలలో వనమహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గురువులకు పుష్పాంజలులు సమర్పించి, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా గురువుల గొప్పతనాన్ని ప్రతిబింబించారు. సందర్భంగా ఇందారం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చదువుతో పాటు విద్యార్థి దశనుండే పర్యావణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా అలవర్చుకొని అడవులను భూగోళాన్ని రక్షించుకోవాలని హితువు పలికారు. అలాగే విద్యార్థులచే అడవులు, అటవీ జంతులను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఓరుగల్ల వైల్డ్ లైఫ్ సొసైటీ సంయుక్త కార్యదర్శి, ప్రముఖ పర్యావరణ వేత్త రవిబాబు పిట్టల మాట్లాడుతూ.. తమచుట్టూ వున్న పర్యావరణాన్ని, అడవులను, అటవీ జంతువులను, సహజ వనరులను రక్షించుకునే ప్రాథమిక బాధ్యత భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ/జి కల్పించిందని గుర్తుచేశారు. మనకు మనపూర్వికులు ఇచ్చిన ఈ స్వచ్ఛమైన ప్రకృతి పర్యావరణాన్ని అవసరమున్నంత మాత్రమే వాడుకొని రాబోవుతారాలకు సూచించారు.

చెల్పూర్ ఫారెస్ట్ డైప్యూటీ రేంజ్ ఆఫీసర్ రత్నజ్యోతి మాట్లాడుతూ.. వణ్యప్రానులను, వనాలను రక్షించుటలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందుండాలన్నారు. ఎక్కడైనా అడవి జంతువుల వేట, మాంసం, తినడంగాని, అమ్మడంగాని, జంతు అక్రమ రవాణా, అడవుల నరికివేత చూసిన, తెలిసినా అటవీ అధికారులకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 364 ద్వారా తమకు తెలియజేయాలనీ కోరారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ..."గురువులు విద్యార్థుల జీవితాల్లో మార్గదర్శకులుగా ఉంటారన్నారు. అలాగే మన భూమిని పరిరక్షించాలంటే మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొగుళ్లపల్లి తహసిల్దార్ జె. సునీత, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఆశోక్, డిప్యూటీ ఆర్ఓ రత్న జ్యోతి, ఓరుగల్లూ వైల్డ్ లైఫ్ సొసైటీ(వోల్స్) వ్యవస్థపక అధ్యక్షులు ఐ. నాగేశ్వర్ రావు మరియు సంయుక్త కార్యదర్శి పిట్టల రవి బాబు హాజరై వివిధరకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఎన్. రాజు, డి పురుషోత్తం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, చెల్పూర్ రేంజ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి సంపూర్ణ సహకారాన్ని అందించినట్లు తెలిపారు.

# మల్లాపూర్ లో మాజీ IAS ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

- సన్మానించిన మాజీ సర్పంచులు

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం జరిగిన భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో మాజీ సర్పంచ్లు సాగర్, తిరుపతి రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.

# కోరుట్ల సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**



గురుపౌర్ణమి సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేకంగా పాల్గొని సాయిబాబా విగ్రహానికి అభిషేకము, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పక్షాన ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే.. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సాయిబాబాను దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈవో కాంతారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరిక
- మొదటి, రెండవ దశలో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి
- బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం
- సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి ఛైర్మన్





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జూలై 10:** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి

సీఎండీ ఎన్.బలరామ్ హెచ్చరించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు, సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియపై ఆయన నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు.నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని, నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన వారిని కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా ఆయన హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు.మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్‌వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు, వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో తడి,పొడి చెత్త సేకరణపై అవగాహన




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి**
మెట్‌పల్లి పట్టణంలో గురువారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో కళాబృందాలు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, ప్లాస్టిక్ కవర్లపై పాటల రూపంలో అవగాహన కల్పించాయి. ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు ఇవ్వాలని.. ఇలా చేయడం స్వచ్ఛతకు తోడ్పడుతుందని కమిషనర్ కోరారు.

# కన్న తండ్రిని చంపిన కూతురు

- శవాన్ని ఇంట్లో పెట్టి దర్జాగా సెకండ్ షో సినిమాకు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో ఓ యువతి తన ప్రియుడు, తల్లితో కలిసి తండ్రిని హత్య చేసింది.వివాహేతర బంధానికి అడ్డుతగలుతున్నాడనే కోపంతో లింగం అనే వ్యక్తిని కుమార్తె మనీషా, ఆమె ప్రియుడు జావీద్, తల్లి శారద కలిసి మత్తు మందు ఇచ్చి, ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు.అనంతరం సెకండ్ షో సినిమా చూసి వచ్చి, మృతదేహాన్ని క్యాబ్‌లో తీసుకెళ్లి ఎదులాబాద్ చెరువులో పడేశారు.కాగా, ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

# గురు పూజోత్సవంలో ఎంపీ ఈటెల రాజేందర్




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు.సామాజిక విలువల పట్ల తనదైన శైలిలో కీలక వ్యాఖ్యలు చేశారు.గురువు లేకుండా జ్ఞానం లేదు. గురువులు చీకటిని తొలగించి వెలుగును ప్రసాదించే దివ్యశక్తులు. వారిని స్మరించడం మన బాధ్యత అని అన్నారు.

# పిల్లితో లొల్లి

- పిల్లి అడ్డమొస్తే ఆగిన పాపానికి ఆక్సిడెంట్



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



పిల్లి వీడియో ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నది.భారతదేశంలో పిల్లి అడ్డమొస్తే అపశకునమని ఒక నమ్మకం ఉన్నది.ఈ నమ్మకాన్ని పాటించినట్టు,ఒక ముస్లిం మహిళ పిల్లి రోడ్డుకు అడ్డంగా వచ్చిందని తన బైక్ ను ఆపింది.ఆమె వెనక నుండి వస్తున్న ముగ్గురు మహిళలు బ్రేక్ వేసిన మహిళ బైకును గుద్దుకుని పడిపోయారు..ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది.ముందున్న మహిళ స్కూటీ ఆపడంతో, వెనుక నుంచి వస్తున్నవారు ఆమె స్కూటీని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.దీంతో ఒకరిపై ఒకరు ఎగిరిపడ్డారు. అయితే, ఈ వీడియో చూసిన చాలామందికి నవ్వు ఆగడం కష్టమే అయ్యింది.ఈ వార్త చూసి మీరు నవ్వొద్దు అని విన్నపం..

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాలలో త్వరలో డిజిటల్ మరియు జూమ్ తరగతులు ప్రారంభం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 10**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంట పాఠశాలలో డిజిటల్ మరియు జూమ్ తరగతులు ప్రారంభించుటకు యజమాన్యం ఎంతో ఉత్సాహంగా పనిచేస్తుంది. విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను డిజిటల్ (టీవీ) జూమ్ తరగతులు ప్రతి తరగతి గదిలో ప్రొజెక్టర్ ఆధారంగా టీవీల ఆధారంగా క్లాసులు నిర్వహించబడతాయని అన్నారు. అందుకోసం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో విద్యాపీఠం పనిచేస్తుందని, చిన్నపిల్లలకు ప్లే వే మెథడ్ ద్వారా విద్యను అందిస్తున్నాము అన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జులై 10**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం రోజు గురు పౌర్ణమి సందర్భంగా ఆలయం ఆవరణలోని ఔదంబర వృక్షం (మేడిచెట్టు) వద్ద కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన శ్రీ దత్తాత్రేయ స్వామి పాదుకలకు ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి సహిత శ్రీభక్తాంజనేయ స్వామి కి అభిషేక అనంతరం దివ్యాంగ సుందరంగా అలంకరణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్, వేముల రవీందర్ ,పూసాల సతీష్, పారనంది చిరంజీవి, వొల్లాల బాపు శెట్టి, రమేష్, దూడపాక స్వామి సుగుణ తదితరులు పాల్గన్నారు.

## సాయిబాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చందర్ ప్రత్యేక పూజలు

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



గురుపుర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌతమి నగర్ సాయిబాబా ఆలయంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటికి మొక్కలు పంపిణి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు చందర్ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు మారుతి, చింటూ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి ప్రత్యేక ఆహ్వానితులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**కరపత్రం ప్రతినిధి మెదక్ నర్సాపూర్**
కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్(చిన్ననాటి విద్య) పై ఢిల్లీలో జరిగిన నేషనల్ వర్క్ షాప్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్(చిన్ననాటి విద్య) పై ఢిల్లీలో నేషనల్ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ అవగాహన సదస్సుకు మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక ఆహ్వానితులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన జాతీయ సమావేశానికి తెలంగాణ నుండి మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ శ్రీమతి అనిత రామచంద్రన్ మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా నన్ను పిలవడం జరిగిందని కలెక్టర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో అమలవుతున్న నూతన కార్యక్రమాలు, పిల్లలకు ప్రైమరీ శిక్షణ కొత్త యూనిఫామ్ లు అందించుట మరియు ఇతర పోషణ శిక్షణకు సంబంధించిన కార్యక్రమాలను సమావేశానికి హాజరైన వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో పంచుకోవడం జరిగిందన్నారు.

# ఆర్జీ 1 ఏరియాలో 19వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి
రామగుండం ఏరియా-1 ఇల్లందు క్లబ్ లో గురువారం 19వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం నిర్వహించారు. మద్దె ఎల్లయ్య ఏఐటియుసి జనరల్ సెక్రటరీ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో డి.లలిత్ కుమార్, జనరల్ మేనేజర్ సమక్షంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గని ప్రమాదాలలో మరణించిన వారికి మౌనం పాటించారు. రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్ గత 18వ రక్షణ సమావేశ మినిట్స్ పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణపై చర్చించారు. ఈ సమావేశంనకు మద్దె ఎల్లయ్య ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ




అధ్యక్షత వహించారు. నాగేశ్వరరావు నామవరపు డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (మైనింగ్) హైదరాబాద్ రీజియన్ నెం.2 ఎస్సీజెడ్, రాజ్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, (ఎలక్ట్రికల్) హైదరాబాద్ రీజియన్ నెం.2 ఎస్సీజెడ్, ఎల్వి సూర్యనారాయణ డైరెక్టర్ (ఆపరేషన్), చింతల శ్రీనివాస్ జిఎం (సేఫ్టీ), దిలీప్ కుమార్ డిడిఎంఎస్ (మెకానికల్) రాజీవ్ ఓంప్రకాష్ వర్మ డిడిఎంఎస్ ఈఎల్ఈ కనకం ప్రేమ్ కుమార్ డిడిఎంఎస్ (మైనింగ్), అనికేత్ సింగ్ డిడిఎంఎస్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఎస్.మధుసూధన్,కె.శ్రీనివాస్ రెడ్డి, జిఎం (రెస్క్యూ), యూనియన్ ప్రతినిధులు, పీసీ పటేల్ జీఎంఎంసీఓ, జేఎంఎస్, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులు కాంట్రాక్టర్ ప్రతినిధులు అన్ని గనుల ఏజెంట్లు, ప్రాజెక్టు ఆఫీసర్స్, శాఖాధిపతులు, మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గ్రూపు ఇంజనీర్స్, రక్షణ అధికారులు, పిట్ ఇంజనీర్స్, వర్క్ మెన్ ఇన్స్ పెక్టర్స్, ఏరియా స్ట్రక్టర్ కమిటీ సభ్యులు, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ప్రతినిధులు, యూనియన్ నాయకులు గనుల యొక్క పనితీరు, రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు. జిఎం కమిటి సభ్యులు రక్షణ విషయంలో ఏమి చేయలో సూచించారు. అనంతరం డీఎంఎస్, డిడిఎంఎస్ మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, గనుల్లో ప్రమాదాల నియంత్రణకు సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. రక్షణతో కూడిన ఉత్పతి చేయాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజెంట్స్ చిలుక శ్రీనివాస్, ఎల్ రమేష్, పివో రమేశ్, ఏరియా, యస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయాల్సిందే..! లేదంటే ఆందోళనలు తప్పవు.

– బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్, జులై 10:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాలని, తదనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ ఎస్ మహిళా నాయకురాలు దాటిందని పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేసారు. గురువారం హుజురాబాద్లో ఆమె విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయిందని విమర్శించారు. నాడు ఎన్నికల సందర్భంగా పంటల బీమా అమలు చేస్తాం.. అందులో రైతుల వాటా కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఊదరగొట్టి.. నేడు రెండు సీజన్లు గడిచినా పంటల బీమా ఊసే కాంగ్రెస్ సర్కార్ ఎత్తడం లేదన్నారు. అటు అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వక, ఇటు పంటల బీమా పైసలు రాక రైతన్నను అరిగోస పెడుతున్న రైతు ద్రోహి రేవంత్! అని ఆమె





ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ కు ఇబ్బంది లేకుండా చేసారని, నిరుపేద, మధ్యతరగతి జనం కోసం, రైతుల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల పాఠశాలలు, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ, కాకతీయ వంటి ఎన్నో పథకాలు అమలు చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు అర్థం కావడం లేదని, సంక్షేమ పథకాల అమలు నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రం దివాళా తీసిందని, అప్పు పుట్టడం లేదని, తాము ఏమి చేయలేమని కాంగ్రెస్ నాయకులే చెప్తున్నారని, రాష్ట్ర ప్రజల మానసిక స్థైర్యాన్ని, రాష్ట్ర విశ్వసనీయతను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు. దేశంలోనే నెంబర్ వన్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధోగతిపాలు చేస్తోందని, ఇలాంటి ప్రభుత్వాన్ని తాము ఎన్నడూ చూడలేదని ప్రజలు చెప్తున్నారని ప్రభావతి రెడ్డి అన్నారు. ఏడాది కాలం కాకముందే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ నేతలను ప్రతినిత్యం విమర్శించడం మానుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని ఆమె సవాల్ చేసారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసి కార్పొరేషన్ పదవులను మహిళలకు కట్టబెట్టాలన్నారు. ఇప్పటికైనా మహిళలకు మంత్రిమండలిలో, కార్పొరేట్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ప్రభావతి రెడ్డి సూచించారు.

# వేద పండితులు గూడ జగదీశ్వర శర్మ ఆశీస్సులు తీసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి...

– మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ...
– భారత దేశం గొప్ప గురు పరంపర కలిగిన దేశం

**కరపత్రం ప్రతినిధి వీణవంక జులై 10**
గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వీణవంక మండల కేంద్రానికి వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర శర్మ ను సత్కరించి, ఆశీస్సులు ను తీసుకున్నారు.. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా సాధువులు, స్వామీజీలు, గురువులు, సాంప్రదాయ సాంస్కృతిక కలల మాస్టర్లు, పాఠశాలలో పదవ పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకునే కార్యక్రమాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే వీణవంక మండల కేంద్రానికి చెందిన గురువులు, వేద పండితులు గూడ జగదీశ్వరశర్మనుమర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించి, ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మాతృదేవోభవ... పితృదేవోభవ ... ఆచార్యదేవోభవ తల్లిదండ్రులు, ఆచార్య లు మొదటి గురువులని, జన్మనిచ్చిన తల్లిదండ్రులు , అజ్ఞానం నుండి జ్ఞానాన్ని , చీకటిని నుండి వెలుగును



ప్రసాదించిన గురువులు దైవంతో సమానమని చెప్పారు. రాధికా భారతదేశ ఒక గొప్ప గురుపరంపర కలిగిన దేశంగా ఉందన్నారు. కేవలం సాధారణ వ్యక్తులకే కాకుండా గురు శిష్య పరంపర వేద కాలం నుంచే ఉందని , సప్త ఋషులకు మహాదేవుడు శంకరుడు గురువుగా ఉన్నారని, శ్రీరామచంద్రునికి వశిష్ఠుడు విశ్వామిత్రుడు , శ్రీకృష్ణునికి సాందీపని మహర్షి, భీష్మునికి పరుశరాముడు , అర్జునుడికి ద్రోణుడు, ఆదిశంకరులకు గోవిందా చార్యులు, రామానుజుడికి పంచాచార్యులు, హిందూ హృదయ సామ్రాట్ శివాజీకి సమర్ధ రామదాసు, వివేకానందునికి రామకృష్ణుల ది గురు శిష్య బంధమేనన్నారు. గురువు లేనిదే మానవ జీవితం వ్యర్థం లాంటిదన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులందరికీ వందనాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

**గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో పలువురికి సన్మానాలు**



వేద వ్యాసుని జన్మదినం, గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలో ప్రముఖ వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ని , శాతవాహన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ ని , మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్, డి, వరలక్ష్మి ని,శిశు మందిర్ ప్రధానాచార్యులు రాజమౌళి ని మలయాళ సద్గురు గీతా మందిర్ ,శ్రీశ్రీశ్రీవిష్ణు సేవానంద గిరి స్వామి ని, యోగా గురువు కుమార్ మహర్షి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు పౌర్ణమి జిల్లా కన్వీనర్ నరహరిలక్ష్మారెడ్డి, కో కన్వీనర్ పోలు సత్యనారాయణ, బిజెపి నాయకులు మాజీ వైస్ మేయర్ గుగ్గిల రమేష్ , పుప్పాల రఘు, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పో రెడ్డి శ్రీధర్, పొన్నాల రాము, విష్ణు ప్రసాదరావు, నరేష్, ప్రతాపరెడ్డి, వినీత్,రాజు, విద్యాసాగర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జి దుర్ఘటనలో 15కుపెరిగిన మృతుల సంఖ్య

– మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం
– ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్

**కరపత్రం ప్రతినిధి గాంధీనగర్,జూలై10**
ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది.